

ఇంటర్‌లో 19వ స్థానం



- జిల్లాలో బాలికలదే పైచేయి
- ఫస్ట్ ఇయర్‌లో 59 శాతం, సెకండ్ ఇయర్‌లో 70 శాతం ఉత్తీర్ణత

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 12:

ఇంటర్మీడియట్ 2024 పబ్లిక్ పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శుక్రవారం విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్త ఫలితాలలో నంద్యాల జిల్లా 19వ స్థానంతో సరిపెట్టుకుంది. జిల్లాలో ఫస్ట్ ఇయర్ ఫలితాలలో 59 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 60 శాతం, సెకండ్ ఇయర్‌లో 70 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

- జిల్లా ఉత్తీర్ణత పరిశీలిస్తే: జిల్లాలో 139 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ నుంచి 24, 070 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరంలో 12, 402 విద్యార్థులకు గాను 12,022 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 7,102 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 59 శాతం ఫలితాలు సాధించారు. సెకండ్ ఇయర్‌లో 9,637 మంది విద్యార్థులకు గాను 9,165 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 6,429 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 70.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 1,151 మందికిగాను 1,026 మంది పరీక్ష రాయగా 616 మంది ఉత్తీర్ణులై 60శాతం నమోదు చేశారు. సెకండ్ ఇయర్‌లో 880 మందికిగాను 801 మంది విద్యార్థులు పరీక్షలు రాసి 516 మంది ఉత్తీర్ణులై 70 శాతం నమోదు చేశారు.
- బాలికలదే పైచేయి...ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లాలో బాలుర కన్నా బాలికల పైచేయి సాధించారు. మొదటి సంవత్సరంలో బాలురు 51శాతం, బాలికలు 66 శాతం, ద్వితీయ సంవత్సరంలో బాలురు 63 శాతం, బాలికలు 76 శాతం ఉత్తీర్ణత సాధించారు. జనరల్ ఇంటర్‌తో పాటు ఒకేషనల్ కోర్సులో కూడా బాలురపై బాలికలు ఫస్ట్, సెకండ్ ఇయర్‌లో 71 శాతం, 80 శాతంతో పైచేయి సాధించారు.

నంద్యాల జిల్లాగా ఏర్పడిన తర్వాత ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలవడం ఇది రెండోసారి. కిందటేడాది ఉమ్మడి జిల్లా ఆధారంగానే ఫలితాలను విడుదల చేశారు. ఈ సంవత్సరం మాత్రం నంద్యాల జిల్లా విద్యార్థుల ఆధారంగా ఫలితాలను విడుదల చేశారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించిన కాలేజీలు..

ప్రైవేటు కాలేజీలే ఇంటర్మీడియట్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాయనే భ్రమ చాలా మందికి ఉంటుంది. దీన్ని పటాపంచలు చేస్తూ జిల్లాలోని నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఔరా అనిపించాయి. గోస్పాడు మండలం కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాలకు సంబంధించి మొదటి సంవత్సరంలో 16 మందికి గాను, 15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ పాసయ్యారు. అలాగే రెండో సంవత్సరానికి సంబంధించి 26 మంది విద్యార్థులకు గాను 26 మంది హాజరై అందరూ పాసయ్యారు. వ ఇదే మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండో సంవత్సరం విద్యార్థులు 64 మందికి 62 మంది పరీక్షకు హాజరై అందరూ ఉత్తీర్ణత సాధించారు. అలాగే శ్రీశైలానికి చెందిన ఏపీటీడబ్ల్యూ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు 47 మందికి 45 మంది పరీక్షకు హాజరు కాగా వీరంతా పాసయ్యారు. ఇక గోస్పాడు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు 89 మందికి 89 మంది పరీక్షకు హజరయ్యారు. వంద శాతం ఉత్తీర్ణత పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఐదేళ్ల ఫలితాలను పరిశీలిస్తే...

సంవత్సరం	మొదటి సంవత్సరం			రెండో సంవత్సరం		
	హాజరైనవారు	పాస్	పర్సంటేజీ	హాజరైనవారు	పాస్	పర్సంటేజీ
2019	35,434	19,903	56 శాతం	31,113	22,263	72శాతం
2020	38,524	19,530	51 శాతం	32,003	18,842	59 శాతం
2021	కొవిడ్ కారణంగా పరీక్షలు జరగలేదు					
2022	33,002	15,602	47 శాతం	30,913	17,031	55 శాతం
2023	29,772	16,638	56 శాతం	26,980	17,719	66 శాతం
2024	19,818	13,394	68 శాతం	17,294	13,210	76 శాతం
నంద్యాలలో.. 2024	12,402	7,102	59 శాతం	9,637	6,429	70.14 శాతం

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పరీక్షల్లో ఫెయిల్ కావడమే కారణం

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్షా ఫలితాల నేపథ్యంలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. బంగారు భవిష్యత్‌కు చదువు ఒక ఆధారమేగాని, పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితాన్ని రద్దు చేసుకోనవసరం లేదనే అవగాహన లోపించడమే దీనికి కారణం. నంద్యాల పట్టణం కాశికాంబ దేవస్థానం వీధికి చెందిన రజిత(17) శుక్రవారం ఇంట్లో ప్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శ్రీనివాసులు, కుమారి దంపతుల కూతురు రజిత నంద్యాలలోని ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో సీనియర్ ఎంపీసీ చదివింది. శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయింది. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఒన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం నంద్యాల సర్వజన వైద్యశాల మార్చురీ గదికి తరలించారు. తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆళ్లగడ్డలో విద్యార్థిని

ఆత్మహత్యాయత్నం

నంద్యాల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ మండలంలోని బత్తులూరు గ్రామానికి చెందిన ఓ ఇంటర్ విద్యార్థిని పరీక్షల్లో ఫెయిల్ కావడంతో విషపు ద్రావణం తాగి శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేసింది. వెంటనే చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విద్యార్థినికి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారు. ఇంటర్ ఫైయిల్ కావడంతో తల్లిదండ్రులు అరుస్తారన్న భయంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విద్యార్థిని ఆల్లగడ్డ పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోంది. రూరల్ పోలీసులు జరిగిన సంఘటనపై సమాచారం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

నంద్యాల టౌన్, ఏప్రిల్ 12 : ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యంగా స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటర్లకు చైతన్య అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పి. నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారత ఎన్నికల సంఘం స్వీప్ కార్యక్రమంలో భాగంగా "ఓటు వేయడం మన హక్కు-ప్రజాస్వామ్యంలో ఓటు అతి బలమైన ఆయుధం" నినాదంతో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి సంజీవనగర్ గేటు మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. పట్టణ ప్రాంతాలు, మురికి వాడలు, గిరిజన తండాలలో, యువతలో ఓటింగ్ శాతాన్ని పెంచాలన్న ప్రధాన ఉద్దేశంతో స్వీప్ కార్యక్రమం ద్వారా అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారిచేత ఓటు హక్కు వినియోగించు కుంటమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ అంకిరెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



బనగానపల్లె, ఏప్రిల్ 12 : బనగానపల్లె మండంలో నందవరం చౌడేశ్వరీమాత జ్యోతి తిరుణాల ఉత్సవాలకు ఆలయ ఈవో కామేశ్వరమ్మ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు చౌడేశ్వరీమాతకు ఉదయం అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన చేసి పట్టువస్త్రాల అలంకరించారు. ధర్మవరానికి చెందిన అభయహస్త సేవా సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణా, ఏపీ రాష్ట్రాలనుంచి వేల సంఖ్యలో నందవరానికి తరలివచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు భాస్కరయ్య ఆచారి అమ్మవారికి దిష్టిచుక్క పెట్టిన అనంతరం అర్ధరాత్రి 1 గంటనుంచి నందవరం జ్యోతి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అవాంచనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

వైసీపీ తప్పుడు ప్రచారాలు

- ఎమ్మెల్యే కాటసానివి నయవంచన మాటలు
- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 12: వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు, తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఇకపై వారి ఆటలు సాగవని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బీసీ జనార్దన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తాను పేదల ఇంటి స్థలాలను అడ్డుకుంటున్నానని తప్పుడు ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ నాయకుల మాటలను నమ్మవద్దని కోరారు. ఇంటి స్థలాలపై తాను ఖచ్చితమైన మాట ఇస్తున్నానని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2 సెంట్ల స్థలంతో పాటు ఇళ్లను కూడా మంజూరు చేయిస్తామన్నారు. ఒకవేళ ప్రభుత్వం నుంచి ఇంటి స్థలాలు మంజూరు చేయించలేకుంటే సొంత డబ్బులతో స్థలాలు కొని పేదలకు 2 సెంట్ల స్థలాలు కేటాయిస్తానన్నారు. తాను మాటతప్పే మనిషిని కాదన్నారు. ఎస్సార్బీసీ స్థలాల గురించి ఆయన మాట్లాడుతూ తాను గతంలోనే లోతట్టు ప్రాంతాలు తప్ప అయ్యప్పస్వామి గుడి ఎదురుగా ఉన్న స్థలం ఇవ్వడానికి తాను ఎప్పటికీ వ్యతిరేకం కాదన్నారు. ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్‌కు కూడా అఫిడవిట్ సమర్పించి వినతిపత్రం ఇచ్చామన్నారు. ఎస్సార్బీసీ లోతట్టు ప్రాంతాల్లో కాకుండా ఇతర ప్రాంతాల్లో ఇస్తే సహకరిస్తామన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఇస్తే ఎప్పటికైనా సమస్యగా మారే అవకాశం ఉందన్నారు. నివాసయోగ్యమైన ప్రదేశాల్లోనే పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని బీసీ డిమాండ్ చేశారు. ఎస్సార్బీసీ కట్టలు తెగని ప్రాంతంలో మాత్రమే ఇంటి పట్టాలు ఇవ్వాలని హైకోర్టు కూడా ఆదేశించిందన్నారు. కానీ వైసీపీ నాయకులు, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముంపు ప్రాంతాల్లో పేదలకు ఇంటిపట్టాలు ఇచ్చి పేదలను నయవంచనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారన్నారు. అయ్యప్పస్వామి ఆలయం ఎదురుగా ఉన్న విలువైన స్థలాలను వైసీపీ నేతలు కాజేయాలని చూస్తున్నారని బీసీ ఆరోపించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు శీనయ్య, బురానుద్దీన్, గోపాల్‌రెడ్డి, కాశీంబాబు, లాయర్‌నాగేంద్ర రెడ్డి, కలాం, గౌండా బాబు, నియాజ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో తెలంగాణ సీఎస్



ఆలయ ప్రాంగణంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి

శ్రీశైలం, ఏప్రిల్ 12: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎ.శాంతి కుమారి దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆమెకు రాజగోపురం వద్ద ఈఓ డి.పెద్దిరాజు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం సీఎస్ శాంతి కుమారి స్వామివారికి అభిషేకం నిర్వహించుకుని, భ్రమరాంబికాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేదాశీర్వచన మండపంలో శాంతి కుమారికి వేదపండితులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా శేష వస్త్రాలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, ప్రసాదాలను అందజేశారు.

ర్యాండమైజేషన్ పూర్తి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. శ్రీనివాసులు



ర్యాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్న కలెక్టర్, జెసి, రాజకీయ పార్టీల ప్రతినిధులు

నంద్యాల (కల్చరల్), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తిచేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జెసి రాహుల్‌కుమార్ రెడ్డితో కలిసి కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డీఈఓ లాగిన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో చేపట్టామన్నారు. ముందు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని అన్నారు. ఆ తర్వాత జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, వివి ప్యాట్స్‌లను ర్యాండమైజేషన్ ద్వారా పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పద్మజ, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఈవీఎంల నోడల్ అధికారి రామచంద్రారెడ్డి, రాజకీయపార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో బుగ్గనకు కష్టకాలం

- టీడీపీలోకి వలసలు
- వైసీపీకి కమలాపురం సర్పంచ్ గుడ్‌బై?
- మంత్రి ఇలాఖాలో వైసీపీ శ్రేణుల డీలా



బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



రేగటి అర్జున్ రెడ్డి)

డోన్, ఏప్రిల్ 12: పదేళ్లుగా డోన్ రాజకీయాల్లో చక్రం తిప్పిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ప్రస్తుతం ఎదురుగాలి వీస్తోంది. డోన్ నియోజకవర్గంలో టీడీపీ దూకుడుకు వైసీపీ విలవిల్లాడుతోంది. టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి పట్టు బిగించడంతో మంత్రి బుగ్గన గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామాలతో డోన్ నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు పూర్తిగా డీలాపడుతున్నాయి. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మూడోసారి వైసీపీ నుంచి డోన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. దివంగత మాజీ సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి తనయుడు, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి డోన్ టీడీపీ కూటమి అభ్యర్థిగా బరిలో దిగాడు. దీంతో ఇక్కడ ఎన్నికలు రాష్ట్రంలోనే ఆసక్తికరంగా మారాయి. నియోజకవర్గంలో తిరుగులేని నాయకత్వం కొనసాగించిన మంత్రి బుగ్గనకు వ్యూహాత్మకంగా కోట్ల దంపతులు పావులు కదుపుతూ చెక్ పెట్టారు.

వైసీపీలో కల్లోలం

డోన్ నియోజకవర్గంలో అధికార వైసీపీలో తిరుగుబాట్లు కల్లోలం రేపుతున్నాయి. వైసీపీలోని పలువురు అసంతృప్తుల నాయకులు టీడీపీలోకి చేరడంతో అధికార పార్టీ కేడర్‌ను కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. డోన్ మండలంలో వైసీపీ కీలకనేత కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి మంత్రి బుగ్గనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పార్టీ మారేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్నారు. ఏడాదిన్నర క్రితం అధికారబలంతో మంత్రి బుగ్గన టీడీపీలో ఉన్న సర్పంచ్ అర్జున్ రెడ్డిని వైసీపీలోకి చేర్చుకున్నారు. అయితే మంత్రి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న అర్జున్ రెడ్డి పార్టీ వీడుతున్నారు. ఇప్పటికే కోట్ల దంపతులు అర్జున్ రెడ్డితో చర్చలు జరిపారు. మంత్రి ముఖ్య అనుచరుడు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సొంత బంధువులు బావిపల్లెలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. డోన్ రాజకీయాల్లో వైసీపీ నుంచి కీలకలంగా వ్యవహరిస్తున్న మరో ఇద్దరు టీడీపీలో చేరేందుకు మార్గం సుగుమం అయినట్లు సమాచారం. వీరితో పాటు డోన్ మున్సిపాలిటీలోనూ నలుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

బుగ్గనకు గడ్డుకాలం

మొన్నటి వరకు డోన్ నియోజకవర్గంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తిరుగులేని ఆధిపత్యం చెలాయించారు. వైసీపీలోని నాయకులను తను కనుసైగలతో బుగ్గన శాసించారు. ఐదేళ్ల పాటు పార్టీలో ఎవరూ నోరు మెదపని విధంగా హవా నడిపించారు. వైసీపీలో ప్రాధాన్యత లేదని ఒక కౌన్సిలర్ టీడీపీలో చేరితే... పోలీసుల బలంతో తిరిగి వైసీపీ కండువా కప్పుకునేలా మంత్రి బుగ్గన సాగించారు. కానీ ప్రస్తుతం వైసీపీలో అంతా సీన్ రివర్స్ అయింది. మంత్రి బుగ్గనపై తిరుగుబాట్లు పార్టీ నేతలు బాహాటంగానే చేస్తున్నారు. మంత్రి బుగ్గన పార్టీ వీడకుండా నాయకులను కట్టడి చేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. కనుసైగలతో పార్టీ నాయకులను శాసించిన బుగ్గన ప్రస్తుతం గడ్డు కాలం పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.





కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

మల్లన్న హుండీ ఆదాయం

రూ.3.87 కోట్లు

శ్రీశైలం, ఏప్రిల్ 12: శ్రీశైల మహాక్షేత్రంలో మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం లెక్కించారు. లెక్కింపులో ఆలయ హుండీల ద్వారా రూ. 3,87,52,761 నగదు రూపంలో రాబడిగా లభించింది. ఆలయ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 15 రోజులలో సమర్పించారు. నగదుతో పాటు 44 యూఎస్ఏ డాలర్లు, 30 సౌదీ అరేబియా రియాల్స్, 20 కెనడా డాలర్లు, 101 ఖతార్ రియాల్ మొదలైన విదేశీ కరెన్సీ ఈ హుండీ లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా, సీసీ కెమెరాలు, అధికారుల పర్యవేక్షణలో ఈ హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అన్ని విభాగాల అధిపతులు, పర్యవేక్షకులు, శివసేవకులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

ఎస్పీ జి. కృష్ణకాంత్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జి.కృష్ణకాంత్

ఓర్వకల్లు, ఏప్రిల్ 12: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుతంగా పాల్గొనేలా చేయడమే పోలీసుల లక్ష్యమని ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలకొలను, నన్నూరు గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన గుర్తించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యల తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఓర్వకల్లు ఎస్ఐ రాజారెడ్డి, ఎన్నికల అధికారి మురళి, ఈవోఆర్డీ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మనెబోతును వేటాడిన కేసులో నిందితుడు అరెస్టు

ఆత్మకూరు, ఏప్రిల్ 12: ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ పరిధిలోని బైర్లూటి రేంజ్ నల్లకాల్వ బీట్ అటవీ ప్రాంతంలో మనెబోతు(నీల్గాయ్)ని వేటాడిన కేసులో ఈశ్వరయ్య అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు రేంజ్ అధికారి సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నిందితుడిని మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు మండలంలోని ముష్టేపల్లికి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య, కృష్ణనాయక్, ఎస్. మధు, టి.హనుమంతు అనే వ్యక్తులు వెలుగోడు రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఉచ్చులు వేసి మనెబోతును చంపి, ముష్టేపల్లి చెరువులో దాని చర్మాన్ని, మాంసాన్ని వేరు చేసినట్లు తెలిసింది. బైర్లూటి రేంజ్ సిబ్బందితో పాటు యాంటి పోచింగ్ స్క్వాడ్ బృందంతో దాడులు చేసి, ఈశ్వరయ్యను అదుపులోకి తీసుకున్నామని, మిగిలిన ముగ్గురు పరారయ్యారని వివరించారు. వారి వద్ద నుంచి మనుబోతు కళేబరంతో పాటు ఉచ్చులను, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడి మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు.

నాటుసారా విక్రేతలపై చర్యలు తీసుకోవాలి

● అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్



తనిఖీ చేస్తున్న అనంతపురం డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్

డోన్(రూరల్), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాటుసారా తయారీదారులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ అన్నారు. శుక్రవారం డోన్ సెబ్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం డోన్ సెబ్ అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశమై మాట్లాడారు. డోన్ సెబ్ పరిధిలో అక్రమ మద్యం నిల్వలను గుర్తించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా పెంచాలన్నారు. అవసరమైతే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. నేరప్రవృత్తి మానుకోని వ్యక్తులపై పీడీ యాక్టు ఉపయోగించాలన్నారు. ఈ సమావేశంలో డోన్ సెబ్ సీఐ జయనాథరెడ్డి, సెబ్ ఎస్ఐ సోమశేఖర్ రావు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కోడుమూరు (రూరల్), ఏప్రిల్ 12: మండలంలోని మెరుగుదొడ్డి గ్రామంలో విద్యుదాఘాతంతో బెస్త మద్దిలేటి (36) చెందాడు. సీ బెళగల్ మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామానికి చెందిన మద్దిలేటి సప్లయర్స్ సామగ్రి, టెంట్లు బాడుగకు ఇస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గురువారం రాత్రి మెరుగుదొడ్డి గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి టెంట్లు ఏర్పాటు చేయడానికి ఆలయాన్ని అనుకుని ఉన్న రేకుల షెడ్డు ఎక్కి తాడు కట్టబో యాడు. ఇటీవల పండుగ సందర్భంగా గుడికి ఏర్పాటు చేసిన విద్యుద్దీపాల వైరు తగిలి మద్దిలేటి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్యా పిల్లలు దుఃఖసాగరంలో మునిగిపోయారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాలనరసింహులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడు మృతి కేసు నమోదు

దేవనకొండ ఏప్రిల్ 12 : సంచారం జీవనం గడుపుతున్న పందికుంట పెద్ద రంగస్వామి (50) అనే వృద్ధుడు గురువారం మండలంలోని లక్కందిన్నె గ్రామంలో జరిగిన దేవరకు వచ్చిరాత్రి మృతి చెందిన్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. లక్కందిన్నెలో గ్రామంలోని పీర్లచావిడి వద్ద రంగస్వామి విగతజీవిగా పడివుండటం గ్రామస్థులు గుర్తించి కుటుంబసభ్యులకు తెలిపారు. మృతుడు రంగస్వామిది అనంతపురం జిల్లా గుత్తి మండలం పూలకుంట గ్రామంగా పోలీసు గుర్తించారు. మృతుడి అక్క దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పరీక్షకు పంపినట్లు సీఐ తెలిపారు.

పంది దాడిలో బాలికకు గాయాలు

కోసిగి, ఏప్రిల్ 12: కోసిగిలోని 9వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో రమేష్, సరోజ దంపతుల కుమార్తె ఉషశ్రీపై పంది దాడి చేసి గాయపరిచింది. ఒకటో తరగతి విద్యార్థిని ఉషశ్రీ కాళ్లు, చేతులకు కొరికి గాయాలు చేసింది. అక్కడే ఉన్న వారు బాలిక అరుపులు విని పంది నుంచి రక్షించారు. గ్రామంలో పందుల బెడద ఎక్కువగా ఉందని, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన చెందారు. పందులు ఇళ్లముందే తిరుగుతూ లోపలికి వస్తున్నాయని వాపోయారు. ఉషశ్రీని ఆసుపత్రికి తరలించాక పోలీస్‌స్టేషన్‌లో పందుల యజమానులపై బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

బుగ్గన అరాచకాలపై కేసులు ఉండవా...?

● రంజాన్ శుభాకాంక్షలు తెలపడం నేరమా?
● పోలీసు అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులపై కోట్ల ఫైర్

డోన్, ఏప్రిల్ 12 : ఈ ఎన్నికల సందర్భంగా మంత్రి బుగ్గన చేస్తున్న అరాచకాలు పోలీసు అధికారులకు ఎందుకు కేసులు పట్టడం లేదని టీడీపీ కూటమి డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలపడం నేరమైనట్లు తన మీద కేసులు పెడుతారా? అని పోలీసులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులపై ఆయన మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ తాను ఎన్నికల కోడ్‌ను గౌరవించి ఎక్కడా ఉల్లంఘించడం లేదన్నారు. టీడీపీ జెండాలు లేకుండానే రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపితే.. తనతోపాటు పార్టీ నాయకులు, ముస్లిం నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయడం చాలా దారుణమన్నారు. రంజాన్ వేడుకల్లోనూ పోలీసు అధికారులు కేసులు నమోదు చేసి ముస్లింలను అవమానించారన్నారు. ఇఫ్తార్ విందులో మంత్రి బుగ్గన ముస్లింలకు వైసీపీ కండువాలు కప్పినా పోలీసులకు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. బుగ్గన మున్సిపాలిటీ పార్కులో ప్రెస్‌మీట్ పెట్టి ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా దేనికి పట్టించుకోలేదని నిలదీశారు. బుగ్గన తిరిగే వాహనానికి ఎస్కార్ట్ ఎలా ఇస్తారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. మంత్రి బుగ్గన ఇష్టారాజ్యంగా కోట్ల రూపాయలు వెదజల్లుతున్నా పోలీసులు, అధికారులు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మంత్రి బుగ్గనకు ఒక చట్టం, తనకు ఒక చట్టమా అని ప్రశ్నించారు. డోన్‌లో ప్రజాస్వామ్యాన్ని మంత్రి బుగ్గన ఖూనీ చేస్తున్నా పట్టించుకోని పోలీసులు తమపై కేసులు పెట్టడానికి పని చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళలో మంత్రి బుగ్గన డబ్బు ప్యాకేజీలతో తమ పార్టీ నాయకులను బెదిరిస్తున్నారని, దీని మీద అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని బుగ్గనకు వత్తాసు పలుకుతున్న అధికారులను వదిలిపెట్టమని కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ టీఈ కేశవయ్యగౌడు, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడు, జిల్లా అధికార ప్రతినిధి విజయభట్టు, ఓబులాపురం శేషిరెడ్డి, మర్రి రమణ, నల్లమేకలపల్లి భాస్కర్ రెడ్డి, చిట్యాల మద్దయ్య గౌడు, అన్వర్‌బాషా, ఎస్ఎండీ రఫీ, దౌల, ఖాజా, భూమా నాగన్న, జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



డోన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

సురక్షిత మాతృత్వ అభియాన్‌ను వినియోగించుకోండి

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రవీణ్ కుమార్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భిణులు అన్నిరకాల రక్తపరీక్షలు, స్కానింగ్ ఉచితంగా నిర్వహిస్తారని, వీటిని వినియోగించుకోవాలన్నారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా జీవించాలంటే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ప్రతి నెలా 9వ తేదీన అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఐరన్ మాత్రలు, సిరప్‌లతోపాటు వారు తీసుకోవాల్సిన ఆహార నియమాలను తెలియజేశారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి క్రమం తప్పకుండా ఆరోగ్య కార్యకర్తలు నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఆయన వెంట స్థానిక వైద్యులు డా.మైత్రేయి, డా. బాలజీలు ఉన్నారు. అంతకుముందు ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్లు గ్రామంలో హెల్త్‌సెంటర్‌ను ఆయన సందర్శించారు.

ప్రతి పేదకు ఉచిత వైద్య అందాలి

గోనెగండ్ల: ప్రతి పేదకు ఉచిత వైద్యంఅందించడం మన బాధ్యత అని డీఎం అండ్ హెచ్‌వో ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరం వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులను పరిశీలించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు.

విద్యార్థిని చితకబాదిన పీఈటీ

నందవరం, ఏప్రిల్ 12: నందవరంలోని జడ్పీ హైస్కూల్‌లో పని చేస్తున్న పీఈటీ హనీఫ్ 8వ తరగతి చదువుతున్న నల్ల బోతుల వీరేంద్రను కర్రతో చితకబాదాడు. తల్లిదండ్రుల తెలిపిన మేరకు వివరాలు ఇలా... వీరేంద్ర కటింగ్ చేయించుకోలేదని ఉపాధ్యాయుడు కర్రతో తీవ్రంగా కొట్టి గాయపరిచాడు. దీంతో తల్లిదండ్రులు వీరేంద్రను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరేంద్ర హాస్టల్‌లో ఉండడంతో కటింగ్ చేయించుకునేందుకు వీలు కాలేదని తల్లిదండ్రులు తెలిపారు. పీఈటీపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆలూరు, ఏప్రిల్ 12: అస్పరి మండలం తురువగల్లు గ్రామంలో లిక్కర్ డంప్‌ని పోలీసులు గుర్తించారు. నరసన్న అనే వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించి 12 బాక్సుల కర్ణాటక మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ సోమశేఖర్ శుక్రవారం తెలిపారు. 104 లీటర్లు ఉన్న ఈ మద్యం విలువ రూ.73 వేలు ఉంటుందన్నారు. మద్యాన్ని కెమికల్ పరీక్షల కోసం శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించామన్నారు. కేసు నమోదు చేసి నిందితుడు నరసన్నను రిమాండ్‌కి తరలించామన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసినా, రవాణా చేసినా సెల్ 8919258677కి ఫోన్ చేసి సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

హొళగుంద మండలంలో...

హొళగుంద, ఏప్రిల్ 12: కర్ణాటక మద్యం పట్టుకున్న పోలీసులు శుక్రవారం ముగ్గురిని అరెస్టు చేశారు. మండల పరిధిలోని సులువాయి గ్రామనికి చెందిన శేషప్ప, భీముడు, ఆస్పరి మండలం యాటకల్లుకు చెందిన రామాంజినేయులు 30 కర్ణాటక మద్యం బాక్సులను తరలిస్తున్నారు. హొళగుంద మండలం హొన్నూరు క్యాంపు వద్ద దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు ఆస్పరి సీఐ హనుమంతప్ప, హొళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడు తెలిపారు. నిందితులు హొన్నూరు క్యాంపు వద్ద పొలాల్లో 20 బాక్స్‌ల కర్ణాటక మద్యం బాక్సులు నిల్వ ఉంచి, ద్విచక్ర వాహనంపై తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి మద్యం బాక్సులు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరితోపాటు ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు పెద్దన్న, వెంకటేష్, అనిల్, వెంకటేశ్వర్లు, చంద్ర పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దులో మద్యం సీజ్



పట్టుబడిన కర్ణాటక మద్యం చూపుతున్న సెబ్ పోలీసులు

కోసిగి, ఏప్రిల్ 12: రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న కోసిగిలోని మూగలదొడ్డి క్రాస్ రోడ్డు వద్ద ముగ్గురు వ్యక్తుల నుంచి 24 కర్ణాటక అక్రమ మద్యం బాక్సులను 2,304 డిస్పాట్ ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్ఐ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. షేక్ నబీ రసూల్, పోతుల ముత్తన్న, దండాలం రామాం జనేయులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. అలాగే కడిదొడ్డి గ్రామంలో 5 బాక్సుల్లో 480 డిస్పాట్ ఒరిజినల్ చాయిస్ మద్యం డీలక్స్ విస్కీ ప్యాకెట్లను పట్టుకుని కడిదొడ్డికి చెందిన తోవి వినోద్‌కుమార్‌పై కేసు నమోదు చేశామన్నారు. అయితే వినోద్ కుమార్ పరారీలో ఉన్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ఈ దాడిలో సెబ్ సిబ్బంది నాగరాజు, రాయుడు, మదు, శ్రవణ్ పాల్గొన్నారు.

60 మందికి ఆరుగురే పాస్



రియాజున్నీసా | రాజేశ్వరి | హరిప్రసాద్

మద్దికెర, ఏప్రిల్ 12: మద్దికెర ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. కేవలం ఆరుగురు మాత్రమే పాసయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు ఇంత అధ్వానమా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. శుక్రవారం ఇంటర్ బోర్డు పరీక్ష ఫలితాలను విడుదల చేయగా.. మద్దికెర ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో రియాజున్నిసా 878 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో రాణించగా.. కే. రాజేశ్వరి ఎంపీసీ 804 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే మూడో స్థానంలో 756, నాలుగో స్థానంలో 613 మార్కులను విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ కరణం సవిత తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

● కేసు నమోదు..

మంత్రాలయం, ఏప్రిల్ 12: మంత్రాలయం సమీపంలో తుంగభద్ర నది ఒడ్డున వీబీపీ ఘాట్ వద్ద అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. శుక్రవారం వృద్ధుడు నదిలోకి వెళ్తాండగా.. స్పృహ తప్పి కింద పడి మృతి చెందాడు. అతనికి దాదాపు 62-65 మధ్య వయసు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. వడదెబ్బకు గురై మృతి చెందాడా.. ఇతరత్రా కారణాల వల్ల మృతి చెందాడా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలను మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.

కల్లూరు అర్బన్‌లో

వైసీపీకి షాక్

గౌరు సమక్షంలో టీడీపీలో చేరిన నవీన్‌కుమార్



గౌరు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకుడు

కల్లూరు, ఏప్రిల్ 12: పాణ్యం నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. కల్లూరు అర్బన్ 20వ వార్డుకు చెందిన వైసీపీ జిల్లా ఎస్సీఎస్టీ సెల్ మానిట రింగ్ కమిటీ మెంబర్ నవీన్‌కుమార్ టీడీపీలో చేరారు. శుక్రవారం నంది కొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో ఆయన టీడీపీలో చేరారు. టీడీపీ కండువా కప్పి పార్టీలోకి గౌరు వెంకటరెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమితో రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, పల్లె రఘునాథ్‌రెడ్డి, పుసులూరు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే జగన్ అసత్య ప్రచారం



కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 12: ఓటమి భయంతోనే సీఎం జగన్మోహన్‌రెడ్డి అసత్య ప్రచారానికి తెరలేపారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని జగన్‌కు అర్థమయిందని, అందుకే అసత్యప్రచారం చేసేందుకు పూనుకుంటున్నారని మండి పడ్డారు. వైసీపీ అధినేత జగన్ పార్టీ, నాయకులు అందరూ ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు సోషల్ మీడియా ఉపయోగిస్తున్నారన్నారు. ఇంటలిజెన్స్ పేరిట రాష్ట్రంలో వైసీపీ 120 సీట్లతో అధికారంలోకి వస్తుందని టీడీపీ, బీజేపి, జనసేన కూటమి 50 సీట్లు వస్తాయనే తప్పుడు ప్రచారం ఈనాడు పేపర్లో వచ్చినట్లు వాట్సప్ గ్రూప్‌ల ద్వారా ప్రసారం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇంటలిజెన్స్ కంటే కూడా ఈనాడు పేపర్లో వచ్చే సమాచారంపై నమ్మకం ఉన్నందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. జగన్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలు నమ్మరని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే చంద్రబాబుకు ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

జైన్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

● కాలిపోయిన డ్రిప్పు, పైపులు
● రూ. కోటిన్నర వరకు ఆస్తి నష్టం



తంగడంచలోని జైన్‌పరిశ్రమలో మంటలతో కాలిపోతున్న గోదాములు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 12: తంగడంచ లోని జైన్ ఇరిగేషన్ పరిశ్రమలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. జైన్ పరిశ్రమ పక్క పొలాల్లో ఉన్న రైతులు పొలంలో ఉన్న చెత్తను అంటించగా ఆది గాలికి జైన్ పరిశ్రమలోకి ఎగిరిపడి అక్కడ ఉన్న పొలాల్లో గడ్డి అంటుకుని గోదాముల్లో అగ్ని ప్రమాదం జరిగిందని జైన్ ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అక్కడున్న కూలీలు, సిబ్బంది సమాచారం ఇవ్వడంతో మూడు అగ్ని మాపకయంత్రాలతో సిబ్బంది వచ్చి సాయంత్రం వరకు మంటలను అదుపు చేశారు. అప్పటికే పరిశ్రమలో ఉన్న అగ్రి పంప్‌సెట్, పాలిఫాం, పీవీసీ పైపులు, ఎలక్ట్రికల్ ప్యానెల్, గ్రీన్‌హౌస్ మెటీరియల్, స్పింక్లర్లు, డ్రిప్పుపైపులు, విద్యుత్తు సరఫరా వైరు ఇతర పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. గోదాముల్లో డీజల్, పెట్రోల్ ఉండటంతో మంటలు మరింత ఎగిసిపడ్డాయి. దీంతో దాదాపు రూ. కోటిన్నర వరకు ఆస్తి నష్టం జరిగినట్లు జైన్ ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మంటలను ఆర్పడానికి అగ్నిమాపక రీజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా అధికారి జయన్న, ఆత్మకూరు అగ్నిమాపక యంత్రం అధికారులు పాల్గొన్నారు.

జీడీపీలో పర్యాటకుల సందడి



గాజులదిన్నె ప్రాజెక్టులో పర్యాటకులు

గోనెగండ్ల, ఏప్రిల్ 12: రంజాన్ పండగను పురష్కరించుకొని శుక్రవారం ముస్లిం మహిళలు, పిల్లలు, యువకులు పెద్దఎత్తున గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద సందడి చేశారు. ఎమ్మిగనూరు, కోడుమూరు, దేవనకొండ, గోనెగండ్ల తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున పర్యటనకు తమ సొంత వాహనాల్లో తరలి వచ్చారు. పండుగ సందర్భంగా చేసిన వంటకాలను తీసుకుచ్చి ప్రాజెక్ట్‌లో బంధువులు, స్నేహితులతో కలిసి చెట్ల కింద విడిది ఏర్పాటు చేసుకొని భోజనం చేశారు. ప్రాజెక్టు నీటిలో కొంత సేపు జలకాలాడారు. సాయంత్రం తమ సొంత గ్రామాలకు బయలుదేరారు. దీంతో ఉదయం నుంచి ప్రాజెక్టు ప్రాంతం సందడిగా మారిపోయింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

శిరివెళ్ల, ఏప్రిల్ 12 : శిరివెళ్ల మండలం గుంప్రమాన్‌దిన్నె గ్రామానికి చెందిన చిన్న నాగన్న కుమారుడు ప్రవీణ్ కుమార్(24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన గురువారం రాత్రి జరిగింది. ప్రవీణ్‌కుమార్ నంద్యాలలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో పని చేస్తున్నాడు. రోజూలాగే పని పూర్తి చేసుకుని బైక్‌పై గ్రామానికి వస్తుండగా కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిపై యర్రగుంట్ల వద్ద ఉన్న మలుపు వద్ద నంద్యాల వైపు వెళ్తున్న కారు బైక్‌ను అతివేగంగా ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఒక్కగానొక్క కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. మృతుడి తండ్రి చిన్న నాగన్న ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

దొంగతనం కేసులో బాలుడి అరెస్టు

పత్తికొండ, ఏప్రిల్ 12 : పత్తికొండ పట్టణంలో దొంగతనాలకు పాల్పడిన బాలుడిని అరెస్ట్ చేశామని ఎస్ఐ గోపాల్ తెలిపారు. డోన్‌కు చెందిన బాలుడిని నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి కర్నూలు చిన్నపిల్లల హోంకు తరలించామని చెప్పారు. దొంగతనంలోనే కాకుండా డోన్‌లో గంజాయి, గుత్తి, పామిడిలలో దొంగతనం కేసులలో ఈ బాలుడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడని తెలిపారు.

అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

శ్రీశైలం, ఏప్రిల్ 12: శ్రీశైల మహాక్షేత్రంలో చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం గానీ, శుక్రవారం గానీ భ్రమరాంబ అమ్మవారికి కుంభోత్సవం జరిపించడం సంప్రదాయం. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 26న కుంభోత్సవం నిర్వహించనున్నారు. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు కుంభోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారి ఆలయ ప్రదక్షిన మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో పూజాదికాలు నిర్వహించి అనంతరం అమ్మవారికి సమర్పించారు. స్వామి, అమ్మవార్లకు ఊయలసేవ, గ్రామదేవత అంకాలమ్మకు విశేష పూజలు నిర్వహించారు. శ్రీశైల దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో శుక్రవారం హైదరాబాద్ చెందిన నిహారిక బృందంతో కూచిపూడి నృత్యప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

రమణీయం.. వేణుగోపాలుడి రథోత్సవం

కొత్తపల్లి, ఏప్రిల్ 12: దుద్యాల గ్రామంలో వెలసిన లక్ష్మీ సమేత వేణుగోపాల స్వామి, పార్వతి సమేత మల్లేశ్వరస్వామి కళ్యాణ మహోత్స వాలను పురస్కరించుకుని శుక్రవారం వేణుగోపాల స్వామి రథోత్సవం రమణీయంగా సాగింది. ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం స్వామివారి రథోత్స వానికి ఆలయ ఈవో కార్తీక్, పురోహితులు సుబ్రహ్మణ్య శర్మ, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, పుర ప్రముఖుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని నిర్వహించారు.

ముందస్తు పన్ను చెల్లింపుపై రాయితీ

నంద్యాల టౌన్, ఏప్రిల్ 12: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 - 2025కు సంబంధించి ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పన్ను చెల్లింపు దారులకు లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ పి.నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 30వ తేదీలోపు చెల్లించిన వారికి రాయితీ సౌకర్యం ఉంటుందని చెప్పారు. డిమాండ్ నోటీసుల కోసం వేచి చూడ కుండా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి పన్ను చెల్లింపు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సి పాలిటీ పరిధిలోని పన్నుల డిమాండ్ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరి చామని, ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలపై పన్ను చెల్లింపుదారులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పన్ను చెల్లింపు సమాచారం కోసం, చెల్లింపులకు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సెలవు రోజుల్లో కూడా పని చేసేలా ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

వలంటీర్ల రాజీనామా

ఆత్మకూరు, ఏప్రిల్ 12: మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 98 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఇప్పటివరకు వడ్లరామాపురం, కొట్టాలచెరువు, శ్రీపతిరావుపేట, నల్లకాల్వ, సిద్దాపురం, కృష్ణాపురం, ముష్టేపల్లి గ్రామాలకు చెందిన సుమారు 98 మంది రాజీనామా చేసినట్లు ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ శుక్రవారం తెలిపారు.

బండిఆత్మకూరు: మండలంలోని పార్నపల్లె గ్రామానికి చెందిన 18 మంది వలంటీర్లు ఎంపీడీవో విజయరావుకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. వీరందరి వద్ద నుంచి ప్రభుత్వం అందించిన సామగ్రిని స్వాధీనం చేసుకుని రాజీనామాలు ఆమోదించినట్లు ఎంపీడీవో తెలిపారు.

వాహనాల తనిఖీ

బండిఆత్మకూరు, ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. స్క్వాడ్ అధికారి రామ్మోహన్‌రెడ్డి మండల పరిధిలోని నంద్యాల, ఆత్మకూరు ప్రధాన రహదారిలో గల వారాది వంతెన వద్ద వాహనాల తనిఖీ చేశారు.

'గొడవలు పడితే చర్యలు'

నంద్యాల క్రైం/మహానంది, ఏప్రిల్ 12: గొడవలు పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు. నంద్యాల రూరల్ సీఐ శివకుమార్‌రెడ్డి, మహా నంది ఎస్ఐ జి.నాగేంద్రప్రసాద్, సిబ్బంది అలాగే బీఎస్ఎఫ్ ఎస్ఐ పవార్, సిబ్బంది మహానంది మండలంలో శుక్రవారం కవాతు నిర్వహించారు. కేంద్ర సాయుధ బలగాలు స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి మహానంది, గోపవరం, బుక్కాపురం గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

బండిఆత్మకూరు: ప్రజలు తమ ఓటును నిర్భయంగా వేయాలని ఎస్ఐ మల్లికార్జున సూచించారు. శుక్రవారం మండలంలోని ఏ కోడూరు, పార్నపల్లె, కాకనూరు, ఎర్రగుంట్ల, బండిఆత్మకూరు, చిన్నదేవళాపురం, నారాయణపురం, పెద్దదేవళాపురం గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాళతో కవాతు నిర్వహించారు.

ఫరూక్‌కు టీడీపీ నాయకుల పరామర్శ

గోస్పాడు, ఏప్రిల్ 12: టీడీపీ మండల అధ్యక్షుడు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి భార్య, తేళ్ళపూరి సర్పంచ్ కాటంరెడ్డి సుధామణి, ఆమె కుమారుడు కృష్ణమోహన్‌రెడ్డి శుక్రవారం మాజీ మంత్రి, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్‌ను పరామర్శించారు. ప్రమాదంలో గాయపడి చికిత్స నుంచి కోలుకొని హైదరాబాద్‌లో ఉన్న ఫరూక్ స్వగృహంలో ఆయనను కలిసి పరామర్శించారు.

'ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి'

ఆత్మకూరు, ఏప్రిల్ 12: ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆత్మకూరులో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ సీఐ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

నందికొట్కూరు: ఓటు హక్కు వినియోగించుకొని భావి తరాలకు బాటలు వేయాలని పట్టణ ప్రజలకు నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరులో మానవహారం ఏర్పాటు చేశారు. పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలి'

నంద్యాల టౌన్, ఏప్రిల్ 12: వర్షాధార పంటల్లో నూతన ఆవిష్కరణ లపై దృష్టి సారించి ఆ దిశగా పరిశోధనలను ముమ్మరం చేయా లని నంద్యాల ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలకు ఆచార్యఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి దేవి సూచిం చారు. శుక్రవారం ఆర్ఏఆర్ఎస్‌ను సందర్శించారు. ఏడీఆర్ డాక్టర్ ఎస్ సరళమ్మ అధ్యక్షతన వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు, బోధన, బోధనేతర సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

'క్రీడల్లోనూ రాణించాలి'

వెలుగోడు, ఏప్రిల్ 12: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ సూర్యదేవా నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ28,750 విలువ గల క్రీడా సామాగ్రిని పాఠశాల విద్యార్థులకు అందజే శారు. హెచ్ఎం సత్యనారాయణ రావు, ఉపాధ్యాయులు రవిశంకర్,రామకృష్ణ, ఫయజుల్లా, పలువరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారం సిద్ధార్థరెడ్డికి ఇవ్వాలన్నందుకే.. : ఆర్థర్

నందికొట్కూరు, ఏప్రిల్ 12: వచ్చే ఎన్నికల్లో గెలిస్తే అధికారం బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి అప్పగించాలని చెప్పడంతోనే జీర్ణించుకోలేక వైసీపీని వీడినట్లు నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. పట్టణంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేవలం నామమాత్రపు ఎమ్మెల్యేగా ఉన్నందుకే వైసీపీని వీడాల్సి వచ్చిందన్నారు. అధికారాలు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గానికి ఇస్తే ఎన్నిసార్లు అయినా ఎమ్మెల్యే మీరే అవుతారని వైసీపీ పెద్దలు పలుమార్లు చర్చలు జరిపారన్నారు. శనివారం సంగమేశ్వరంలో పూజలు నిర్వహించి కొత్తపల్లె మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 19వ తేదీన ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నందికొట్కూరుకు వస్తారని చెప్పారు. కౌన్సిలర్ ధర్మారెడ్డి, డా.వనజ, ఇనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి'

నంద్యాల రూరల్, ఏప్రిల్ 12: మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సౌభాగ్యమ్మ సర్పంచ్‌లకు సూచించారు. నంద్యాల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన శిల్పా

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి

● టీడీపీలో చేరిన కాంగ్రెస్, వైసీపీ నాయకులు



బుడ్డా రాజశేఖరరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



బుడ్డా సమక్షంలో టీడీపీలో చేరిన నాయకులు

శ్రీశైలం, ఏప్రిల్ 12: ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రజలను మోసం చేశారని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం శ్రీశైలం మండలం సుండిపెంటలో ఘన స్వాగతం లభించింది. చిరకాలంగా కాంగ్రెస్, వైసీపీలో కొనసాగిన నాయకులు బుడ్డా సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సుండిపెంటకు చెందిన సీనియర్ నాయకుడు జింకా గుండయ్య యాదవ్ బుడ్డా సమక్షంలో తన అనుచరులతో టీడీపీ చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బుడ్డా రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అక్రమాలకు, అన్యాయా లకు పాల్పడి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ప్రజలకు సొంత ఇళ్లు కట్టించి గృహప్రవేశానికి సైతం తాళాలు ఇస్తానని మభ్యపెట్టి ఎమ్మెల్యే అయ్యాక నట్టేట ముంచారన్నారు. కార్తికేయ ఏజెన్సీని అడ్డం పెట్టుకుని వేల కోట్లు అక్రమార్జనలకు పాల్పా డుతూ స్థానికులకు అన్యాయం చేయడమే కాకా వారికి జీవనోపాధి కల్పించ కుండా దగా చేస్తున్నారని మండిపడ్డారు. స్థానికేతులను తన సొంత ఏజెన్సీలో నియమించి స్థానిక యువతకు పొట్టకొట్టారని ఆరోపించారు. మండలస్థాయిలో ప్రతిపక్ష నాయకులు, ప్రజలపై వివక్ష చూపిస్తూ వాళ్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. సుండిపెంటలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానికంగా ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు స్థానిక మహిళలు, యువతకు జీవనోపాధి కల్పించేందుకు శాయశక్తుల ప్రత్నిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో శ్రీశైలం సుండిపెంట టెంపుల్ టౌన్‌గా తీర్చిదిద్ది సుండిపెంట, శ్రీశైలం యువతకు ఉగ్యోగ అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. సుండిపెంట గ్రామంలో నివాసం ఉంటున్న వారి ఇంటిస్థలాన్నే పట్టా చేయించి ఇళ్లు కట్టుకునేందుకు అనుమతి కల్పిస్తానన్నారు. టీడీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు సమన్యాయం కల్పిస్తానన్నారు. బీజేపీ నాయకుడు నల్లబోతుల మల్లికార్జున మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు. జింకా గుండయ్య యాదవ్ సమక్షంలో సుమారు 30 కుటుంబాలు టీడీపీలో చేరాయి.

వైసీపీని ఇంటికి సాగనంపుదాం: గౌరు చరిత



మాట్లాడుతున్న పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

గడివేముల, ఏప్రిల్ 12: రాష్ట్రంలో సీఎం జగన్ విధ్వంసక పాలన కొనసాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపుదామని పాణ్యం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత పిలుపునిచ్చారు. మండలంలోని కరిమద్దెల, పెసరవాయి, గడిగరేవుల, తిరుపాడు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నాసిరకం మద్యం విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని అన్నారు. వైసీపీ నాయకులు మట్టి, మైనింగ్, ఇసుకను దోపిడి చేశారని అన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను కబ్జా చేశారని అన్నారు. రైతులు పండించిన జొన్నల కొనుగోలులో వివక్షత చూపారని అన్నారు. వైసీపీ నాయకుల ధాన్యం కొనుగోలు చేసి చిన్న, సన్నకారు రైతులకు రిక్తహస్తం చూపారని అన్నారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు సాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్నికల సమయంలో వెలగమాను ఫీడర్ చానల్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మొండిచెయి చూపారని అన్నారు. వైసీపీ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. 8 సార్లు కరెంట్ చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్-6 పథకాలు అమలు చేస్తామని అన్నారు. బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని అన్నారు. ముస్లింలకు అండగా ఉంటామని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, కరిమద్దెల ఈశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, వడ్డు లక్ష్మీదేవి, ప్రశాంతి, శ్రీనివాసులు, కృష్ణయాదవ్, గిరిబాబు, సుదర్శన్‌రెడ్డి, రాజునాయక్, రంగస్వామినాయక్, ఐటీడీపీ ఇన్‌చార్జి బీవీఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

గడిగరేవుల గ్రామంలో వైసీపీలో ఉన్న పరమేశ్వర్‌రెడ్డి, చిన్న బుగ్గారెడ్డి, పెద్ద బుగ్గారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, లింగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వారి అనుచరులు శుక్రవారం పాణ్యం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌరుచరితారెడ్డి సమక్ష్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంటర్‌లో విద్యార్థుల ప్రతిభ



సయ్యద్ తన్వీర్ జాకీరా 967 (బైపీసీ)



ఆశాజ్యోతి 944 (బైపీసీ)



సయ్యద్ అదిబా 943 (బైపీసీ)



రేవతి 926 (బైపీసీ)



షేక్ రుక్సానా 919 (బైపీసీ)



మధులత 902 (ఎంపీసీ)

పాణ్యం, ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. పాణ్యం మండలంలోని ఐదు జూనియర్ కళాశాలల్లో ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో 582 మంది పరీక్షలు రాయగా 533 మంది ఉత్తీర్ణత సాధించారు. పాణ్యం టి. చంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 133 మందికి 70 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులో 54 మందికి 34 మంది ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీ విద్యార్థి పవన్‌కుమార్ 873 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. ఏపి గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో 244 మందికి 230 మంది ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీ బాలిక ఎన్ రేణుకాబాయి 953 మార్కులు సాధించింది. ఏపీ మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో 209 మందికి 207 మంది ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీ బాలిక ఎస్ రిజ్వానాబీ 970 మార్కులు సాధించింది. ఏపి మోడల్ జూనియర్ కళాశాలలో 86 మందికి 63 మంది ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీ బాలిక ఖుషీఎస్తేర్ 896 మార్కులు సాధించింది. కస్తూరిబా కళాశాలలో 43 మందికి 33 మంది ఉత్తీర్ణత సాధించగా బైపీసీ విద్యార్థిని వైష్ణవి 922 మార్కులు సాధించింది.

గడివేముల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో గడివేముల మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 58 మంది పరీక్ష రాయగా 47 మంది, ద్వితీయ సంవత్సరంలో 32 మందికి గానూ 30 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. సయ్యద్ అదిబా బైపీసీలో 943 మార్కులు, స్నేహిత్ కుమార్ ఎంపీసీలో 870 మార్కులు సాధించినట్లు చెప్పారు. జిల్లాలో 19 ఆదర్శ పాఠశాలలు ఉండగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 81 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మూడో స్థానంలో నిలిచామని పాఠశాల ప్రిన్సిపాల్ వెల్లడించారు.

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లాలోని గురుకులంలోని ఇంటర్ ద్వితయ సంవత్సరంలో 55 మందికిగానూ 55 మంది పాసై వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మూర్తి తెలిపారు. బైపీసీలో నిరంజన్‌రెడ్డికి 970 మూర్కులు, ఎంపీసీలో దేవరాజ్‌కు 960 మార్కులు వచ్చాయి. ఆదర్శపాఠశాలలో 46 మందికి గానూ 33 మంది మాత్రమే పాసయ్యారు. 72శాతంగా నమోదు అయింది.

పాములపాడు: పాములపాడులోని ఏపీ మోడల్ కళశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో 91 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరవీంద్ర తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 67 మందికి గానూ 52 మంది, ద్వితీయ సంవత్సరంలో 46 మందికి గానూ 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. సీనియర్ విభాగంలో బైపీసీలో రేవతి 926 మార్కులు, మొదటి సంవత్సరంలో ఎంపీసీలో సుష్మిత 443 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష పలితాలలో 28 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 40 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

పగిడ్యాల: పగిడ్యాల ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరం లో 39 మంది విద్యార్థులకు గానూ 25 మంది, ద్వితీయ సంవత్సరంలో 32 మందికి గానూ 21 మంది ఉత్తీర్ణ సాధించినట్లు ప్రిన్సిపాల్ సృజన తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో గొడుగు కావేరి 425 మార్కులు, బైపీసీలో ఆఫ్రిన్ బాన్ 391 మార్కులు, సీనియర్ ఎంపీసీలో పసుపుల భానుప్రకాష్ 915 మార్కులు, సీనియర్ బైపీసీలో గని శశికళ 943 మార్కులు సాధించినట్లు తెలిపారు. లక్ష్మాపురం గుకులకుల బాలికల పాఠశాలలో సీనియర్ ఎంపీసీలో 35 మందికి గానూ 28 మంది, సీనియర్ బైపీసీలో 36 మందికి గాను 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవణమ్మ తెలిపారు. కస్తూర్బాగాంధీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ఆరుగురు పరీక్ష రాయగా ఒకరు, ద్వితీయ సంవత్సరంలో పదిమందికిగాను ఐదుగురు పాస్ అయినట్లు ప్రిన్సిపాల్ ఉషా తెలిపారు.

బండిఆత్మకూరు: ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థినులదే పైచేయిగా నిలచినట్లు ప్రిన్సిపాల్ రఫిక్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఆశాజ్యోతి 944, ఎంపీసీలో ఆయేషా 902 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో 409 మార్కులు సాధించారన్నారు.

వెలుగోడు: వెలుగోడు జూనియర్ కళాశాలలో బైపీసీలో విద్యార్థి సయ్యద్ తన్వీర్ జాకిరా 967 మార్కులు, షేక్ రుక్సానా 919 మార్కులు, షేక్ అయేషా బీబీ 819 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరంలో 77 మంది విద్యార్థులకు గాను 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 59 శాతం, ద్వితీయ సంవత్సరంలో 68 మంది విద్యార్థులకు 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 58 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఎంపీసీలో హుసేనా 959 మార్కులు, బైపీసీలో జాస్మిన్ 918, తస్లీం 891 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. కేజీబీవీలో మొదటి సంవత్సరంలో 16 మందికి గానూ 11 మంది విద్యార్థులతో 69 శాతం ద్వితీయ సంవత్సరంలో 20 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులతో 45 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనిజ తెలిపారు. బైపీసీలో అఖిల 937 మార్కులు, వెంకటేశ్వరమ్మ 848, అఖిలమ్మ 805 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆత్మకూరు: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ రఘురామాచార్యులు శుక్రవారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలకు సంబంధించి ఎంపీసీలో కాశీ సురేంద్రం 384, బైపీసీలో షాహీన్ 364, సీఈసీలో సిరివెన్నెల 395, హెచ్ఈసీలో షేక్ పర్వీన్ 462 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం సంబంధించి ఎంపీసీలో షాహీద్ 813, బైపీసీలో మనోజ్ 844, సీఈసీలో భూమిక 726/1000, సీఈసీలో సాయిగాయత్రీ 858 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఒకేషనల్ గ్రూపులో తజీరిన్ 478, రేష్మా 466, రాణి 460, అనిల్ 414, సిసింద్రి 449 మార్కులు సాధించినట్లు తెలిపారు. సెకండియర్‌లో హైమావతి 931, ప్రవళ్లిక 916, హర్షవర్ధన్ 916, శ్రావణి 803, రత్నమ్మ 816 మార్కులు సాధించారని చెప్పారు.

● ఆత్మకూరు పట్టణంలోని శ్రీఆదిత్యా కళాశాల విద్యార్థులు శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ విజయభాస్కర్ నాయుడు తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఫలితాల్లో ఎంపీసీలో ఆస్మ 460, శారద 437, ఆరీఫ్ వలి 434 మార్కులు సాధించారని చెప్పారు. బైపీసీలో వైష్ణవి బాయి 427, సుమయ 427, షబాన 425, తస్లీమ 423 సాధించినట్లు తెలిపారు. సీఈసీలో మనోజ్ఞ 434, సంజీవ 400 మార్కులతో రాణించినట్లు తెలిపారు. అదేవిధంగా సెండియర్ ఫలితాల్లో బైపీసీలో హైమావతి 977, ప్రమీలరాణి 972, యష్కర 972, ఎంపీసీలో 957, నాగేశ్వరి 950 మార్కులతో రాణించినట్లు తెలిపారు.

● ఆత్మకూరు పట్టణంలోని థెరిసా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల అకడమిక్ డైరెక్టర్ సాయిప్రణీత్, ప్రిన్సిపాల్ హరికృష్ణ తెలిపారు. వారు మాట్లాడుతూ.. ఇంటర్ ఫస్ట్ ఫలితాల్లో ఎంపీసీలో వెంకటసుబ్రమణ్యం 460, మన్సూర్ 459, ఆసిఫ్ హుసేన్ 458 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రియాజ్ 979, పవన్ 970, మమత 934, బైపీసీలో సనా ఫాతిమా 950, ఇఫ్రత్ భాను 943, ఎస్తేర్ రాణి 905, సీఈసీలో సిద్దార్థ 907, సంతోష్‌కుమార్ 851 మార్కులతో రాణించినట్లు వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

'సమన్వయంతో ముందుకు సాగాలి'



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నంద్యాల (నూనెపల్లె/కల్చరల్), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు సమన్వయంతో ముందుకుసాగాలని ఆయా పార్టీల జిల్లా ప్రతినిధులు తీర్మానించారు. శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో కూటమి జిల్లా నాయకుల సమన్వయ సమావేశం నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, తులసిరెడ్డి, రామకృష్ణ, నాగేశ్వరయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, బీజేపీ నంద్యాల పార్లమెంట్ కోఆర్డినేటర్ అభిరుచి మధు, జనసేన జిల్లా అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి: బైరెడ్డి



బైరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 12: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని శ్రీశైలం నియోజక వర్గం నుంచి బండిఆత్మకూరు మండలం పెద్దదేవళాపురం గ్రామానికి చెందిన క్రిష్ణానాయక్‌ల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి బైరెడ్డి సముక్షంలో టీడీపీలో చేరాయి. శుక్రవారం నంద్యాలలో టీడీపీ ఎంపీ అభ్యర్థి కార్యాలయంలో వైసీపీ నాయకులకు బైరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. బైరెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి సంక్షేమం ముసుగులో దోపిడీ చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష కోట్లు లూటీ చేసిన జగన్

● నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 12: మద్యపాన నిషేధం పేరిట సీఎం జగన్ రూ.లక్షకోట్లు లూటీ చేశారని, కల్తీ మద్యంతో వేలమంది మహిళల మంగళసూత్రాలను జగన్ తెంచారని నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఆరోపించారు. శుక్రవారం నంద్యాలలోని టీడీపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జె బ్రాండ్‌లతో దోచుకున్న లక్షల కోట్ల నగదును కంటైనర్‌ల ద్వారా ఎన్నికలకు వైసీపీ నాయకులకు తరలించారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం అని చెప్పి ప్రభుత్వం మద్యాన్ని అమ్మేలా చర్యలు చేపట్టడం దౌర్భాగ్యమన్నారు. ఏపీ బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నలలోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని దుయ్యబట్టారు. వెంటనే ఆయనను చైర్మన్ పదవినుంచి తప్పించా లని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేకతతో వైసీపీ కొట్టుకుపోతుందన్నారు.

టీడీపీ వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు: మాండ్ర



మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

నందికొట్కూరు రూరల్, ఏప్రిల్ 12: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. అల్లూరు గ్రామంలో గురువారం మాండ్ర సమక్షంలో జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం, భాస్కరాపురం గ్రామాలకు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. మండ్లెం టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి, తిరుపాలు ఆధ్వర్యంలో కుమ్మరినారాయణ, కాశన్న, రమణయ్య, రాజశేఖర్, తదితరులు చేరారు. భాస్కరాపురం గ్రామం టీడీపీ నాయకులు హుశేనయ్య ఆధ్వర్యంలో నారాయణ, సంజన్న, రాజు మౌలాలి తదితరులు చేరారు. నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పగిడ్యాల: టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో ఎంపీటీసీ గౌరమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనరు పలుచాని మహేశ్వరరెడ్డి, బీసీ నాయకులు గోవిందు, మద్దిలేటి గౌడ్, షమిన్, నాగశేషులు, చంద్రేస్, కృష్ణ తదితరులు ఉన్నారు.

జూపాడుబంగ్లా: వైసీపీ ప్రభుత్వం బీసీలకు అన్నివిధాలా అన్యాయం చేసిందని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని తాటిపాడు గ్రామంలో శుక్రవారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాండ్ర లింగారెడ్డి, వెంకటేశ్వర్లుయాదవ్, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులు, వీరారెడ్డి, గోరేసాహెబ్, ఖాజీకురైషన్, మన్సూర్‌బాషా, సోమశేఖరగౌడు, రవికుమార్ యాదవ్, సుధాకర్, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, పెద్దన్న పాల్గొన్నారు.

కొత్తపల్లి: టీడీపీ అధికారంలోకి వస్తే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారని ఆ పార్టీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య తెలిపారు. ఎర్రమటం గ్రామంలో మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి లింగస్వామి గౌడు, స్థానిక టీడీపీ నాయకులు చంద్రారెడ్డి, రామిరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, సీలం లింగన్న, సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జయహో బీసీ సభను నిర్వహించారు. ఎర్రమటంలో వార్డు సభ్యుడు గోపాల్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది టీడీపీలో చేరారు. నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, జడ్.వెంకటరెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, బుచ్చిరెడ్డి, సుబ్బరాయుడు, మోహన్ యాదవ్, జహరుల్లా, పోతుల నారాయణ, చంద్రగౌడు, నాగార్జున గౌడు పాల్గొన్నారు.

అరాచక పాలనకు అంతం తప్పదు: జయసూర్య



ఎర్రగూడూరులో పర్యటిస్తున్న జయసూర్య, నాయకులు

పాములపాడు, ఏప్రిల్ 12: వైసీపీ అరాచక పాలనకు అంతం తప్పదని నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం ఎర్రగూడూరు గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు చెల్లె హరినాథరెడ్డి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ, కార్యక్రమం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని దివాళా తీయించారని మండి పడ్డారు. టీడీపీ నాయకులు గోవిందు, లింగేశ్వరగౌడ్, శంకర్‌స్వామి, స్వాములు, రామకృష్ణ సంజీవరాయుడు, నాగేశ్వరరావు, సుంకన్న, హఫీజ్, సుంకన్న, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా..


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

చాగలమర్రి, ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో బాలికలే పైచేయి సాధించారు. చాగలమర్రి వాసవీ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 130 మంది విద్యార్థులకు 50 మంది, ద్వితీయ సంవత్సరంలో 115 మందికి 74 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రమణగుప్తా, అధ్యాపకులు అభినందించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



డోన్(రూరల్), ఏప్రిల్ 12: డోన్ పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లోని జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. మోడల్ స్కూల్ చెందిన సౌమ్యలక్ష్మి ఎంపీసీ గ్రూపులో 970/1000 మార్కులు సాధించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలో 87 మంది పరీక్షలు రాయగా.. 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ జాస్మిన్ తెలిపారు. అలాగే మొదటి సంవత్సరంలో 87 మంది విద్యార్థులు ఉండగా.. 54 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్ చెందిన సాయి విజిత్ (బైపీసీ)లో 965, జాహ్నవి (ఎంపీసీ) 930, గాయత్రీ (బైపీసీ) 929, త్రివేణి (బైపీసీ) 926, టీఈ దివ్య (ఎంపీసీ) 909, ముషరఫ్ (సీఈసీ) 897, అజీజ్ (బైపీసీ) 891, ప్రణతి (ఎంపీసీ) 888 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

కొలిమిగుండ్ల విద్యార్థులు..

కొలిమిగుండ ఏప్రిల్ 12: కొలిమిగుండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. సెకండియర్ బైపీసీలో షేపియాజి 949/1000 మార్కులు, ఎంపీసీలో ఎస్ సుప్రియ, 804/1000, సీఈసీలో 903/1000 సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీలో వి.నారాయణాచారి 439/470, బైపీసీలో డి మౌనిక 420/440, సీఈసీలో కె వీరభద్రుడు 409/500 మార్కులు సాధిం చారని తెలిపారు. సెకండియర్ ఇంటర్‌లో 29 మందిగాను 21 మంది పాస య్యారని , ఫస్ట్ ఇయర్ ఇంటర్‌లో 36 మందికి గాను 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఇంటర్‌లో 72.41 శాతం పాస్‌కాగా, ఫస్ట్ ఇయర్‌లో 64.0 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కొలిమిగుండ్ల ఏపీ మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ప్రథమ పరీక్షల్లో మనస్విని ఎంపీసీలో 443/470 మార్కులు, సీఈసీలో హుసేన్‌వలి 451/500, బైపీసీలో కల్పన 345/400 మార్కులు, ఇంటర్ సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో వైష్ణవి 778/1000, బైపీసీలో ఆర్.మనోస్ 703/1000, సీఈసీలో రమాదేవి 807/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు..

బనగానపల్లె, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ సత్యప్రపూర్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో లావణ్య 969/1000, మధుతేజ 968 మార్కులు, ఎంపీసీలో సాజిద 897, హెచ్‌ఈసీలో మీనాక్షి 848, సీఈసీలో శ్రీదేవి 834 సాధించారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో మాబున్నీ 447/470, బైపీసీలో ఉమామేరి 396, హెచ్‌ఈసీలో సీ.మమత 421/500, సీఈసీలో ఎస్.సమీరా 414 మార్కులు సాధించారు.

కోవెలకుంట్ల: ఇంటర్ ఫలితాల్లో కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో డి.రవీ 852/1000, బైపీసీలో ఫాతిమా 815/1000, సాధించారు. సీఈసీలో నాగలక్ష్మి 893/1000, హెచ్‌ఈసీలో రెహనా 785/1000, అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్ కోర్సులో నాగశేషుకు 747/1000, నర్సింగ్ కోర్సులో జి.మహాలక్ష్మికి 927/1000 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మధుకావేరి 423/ 470, బైపీసీలో ఆఫ్రీన్‌బేగం 388/440, హెచ్‌ఈసీలో నారాయణస్వామికి 301/500, సీఈసీలో మేఘన 404/500, అకౌంటెంట్ అండ్ ట్యాక్సేష్ కోర్సులో నాగ అజయ్ 437/500, నర్సింగ్ కోర్సులో శ్రీకాంతమ్మ 475/500 మార్కులు సాధించారు.

గోటూరు జూనియర్ కళాశాలలో.. కోవెలకుంట్ల పట్టణంలోని గోటూరు జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు రాణించినట్లు ప్రిన్సిపాల్ సుబ్బా రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో పావని దీపికకు 955/1000, షేక్ సహినాబేగం 938/1000, షేక్ ఖైరూన్‌బీకి 922/ 1000, ఎంపీసీలో సయ్యద్ జహరాబేగం 948/1000, షేక్ సానియామీర్జా 928/1000లు మార్కులు సాధించినట్లు తెలిపారు.


ఇంటర్‌లో 42 శాతం ఉత్తీర్ణత

ఉయ్యాలవాడ: మండలంలోని ఆయా జూనియర్ కళాశాలల్లో 42 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్‌లో 17 మంది సెకెండియర్ విద్యార్థులు పరీక్షలు రాయగా ఏడుగురు, ఫస్టియర్‌లో 21 మందికి గాను 8 మంది ఉత్తీర్ణులు అయ్యారు. కస్తూర్బా బాలికల కళాశాలలో సెకెండ్ ఇయర్‌లో 23 మంది పరీక్షలు రాయగా 16 మంది, ఫస్టియర్‌లో 24 మందికి గాను పది మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ఏపీ మోడల్ కళాశాలలో 62 శాతం..

నంద్యాల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు ఏపీ మోడల్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 62 శాతం, జూనియర్ ఇంటర్‌లో 71 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రాజు శుక్రవారం తెలిపారు. సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో మ్యాథ్స్‌లో అందరూ ఉత్తీర్ణులయ్యారని అధ్యాపకులు రజనీరాణి, సురేష్‌ను ప్రిన్సిపాల్ రాజు అభినందించారు.

ఇంటర్‌లో రాణించిన విద్యార్థులు


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

శిరివెళ్ల, ఏప్రిల్ 12: మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 75 మంది విద్యార్థులకు గాను కేవలం 30 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించడంతో 40 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 66 మందికి గాను 45 మంది ఉత్తీర్ణత కాగా 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. శిరివెళ్లలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం లో 50 మందికి గాను కేవలం 20 మంది మాత్రమే ఉత్తీర్ణులవ్వడంతో 40 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 62 మందికి గాను 53 మంది ఉత్తీర్ణులవ్వడంతో 85 ఉత్తీర్ణత శాతం సాధిం చినట్లు ప్రిన్సిపాల్ ఇష్రత్ బేగం తెలిపారు. శిరివెళ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 29 మందికి గాను 14 మంది, ద్వితీయ సంవత్సరంలో 16 మందికి గాను 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో జ్యోతి తెలిపారు.

మోడల్ స్కూల్‌లో..

బేతంచెర్ల: ఇంటర్ ఫలితాల్లో మండలంలోని గోరుమానుకొండ సమీపంలోని మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ మరియదాస్ తెలిపారు. జూనియర్ ఎంపీసీలో తెలుగు శ్రావణి (శంకరాపురం) 445/470, చల్లా మధుమోహన్ నాయుడు 396/470 మార్కులు, బైపీసీలో గూటుపల్లి సుదర్శన్ 416/440, చెరువులపల్లి వైష్ణవి 401/440, సీఈసీలో అంపల్లి సంధ్య 393/500, చల్లా మధువాణి 356/500 ఉత్తీర్ణత సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో దాసరి సాహితి 876/ 1000, నల్లగుట్ల మనోజ్ 816/1000 మార్కులు, బత్తుల వెంకటసాగర్ 746/ 1000, బైపీసీలో నల్లగుట్ల లోక సుచిత్ర 938/1000, మాంటి సుస్మిత 855/1000, పెనికల పాటి అనూష 843/1000, సీఈసీలో షేక్ బకార్ హుశేన్ 915/1000, మంజుల కల్పన 626/1000 మార్కులు సాధించారని తెలిపారు.

టీడీపీలోకి వలసలు

- బీసీ సమక్షంలో 35 కుటుంబాలు చేరిక

బనగానపల్లె, ఏప్రిల్ 12: బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీలోకి వలసలు ఊపందుకున్నాయి. కోవెలకుంట్ల మండలం కంపమల్లకు చెందిన 20 కుటుంబాలు, కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లెకు చెందిన 15 వైసీపీ కుటుంబాలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి బీసీ జనార్దన్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కంపమల్లకు వైసీపీకి చెందిన సోముల లక్ష్మీనారాయణరెడ్డి, పొత్తూరు రామకృష్ణయ్య, శ్రీరాములు, ఓబులేసు, శ్రీరాములు, నడిపెన్న, శ్రీరాముల రవితేజ, గోపిరెడ్డిదేవదాసు, దండు దావీదు, శ్రీరాముల మోషన్న, గుడ్డిపుల్లయ్య, తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు నచ్చి టీడీపీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని బీసీ తెలిపారు. అలాగే కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, రాం దాస్‌ల ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వైసీపీకి చెందిన నారాయణస్వామి, వెంకటేశ్వర్లు, రమణ, హాజీవలి, వడ్డెశ్రీను, గురుచంద్ర, ఆర్.రమణలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్: బీసీ

రాష్ట్రాన్ని వైఎస్ జగన్ సర్వనాశనం చేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ నుంచి ప్రజాగళం కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలను శుక్రవారం పంపిణీ చేసి ప్రజలను చైతన్యం చేశారు.


కరపత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

ఈ సందర్భంగా వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు బీసీకి ఘన స్వాగతం పలికారు. బీసీ మాట్లాడుతూ టీడీపీ హయంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డులు, రివార్డులు పొందినట్లు చెప్పారు. వైసీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే గాక చెత్తపన్ను వేసి గ్రామాలను మురికి కూపాలుగా మార్చిన ఘనత జగన్‌కే దక్కిందని మండిపడ్డారు. బనగానపల్లె నియోజకవర్గంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. చెత్తపన్ను వేసిన ప్రభుత్వం గ్రామాల్లో, పట్టణల్లో చెత్తను ఎత్తివేయక పోవడంతో ప్రజలు రోగాల బారినపడ్డారని ధ్వజమెత్తారు. ఈ చెత్త ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు వైసీపీని అధికారం నుంచి తొలగిస్తారని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే యువగళం పథకం ద్వారా 20లక్షల నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. .కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల రూరల్: కొలిమిగుండ్ల మండలంలో టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. శుక్రవారం కోరుమానుపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఓబయ్యయాదవ్ ఆ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. చెన్నంపల్లె గ్రామానికి చెందిన భూపాల్‌రెడ్డితోపాటు మరి కొం తమంది వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఐవీ ఫక్కీరారెడ్డి, అంబటి జయలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

బుగ్గనకు మరో దెబ్బ

- కోట్ల సమక్షంలో వైసీపీ నాయకుడు సేన, 4వ వార్డు కౌన్సిలర్ టీడీపీలో చేరిక
- మరో 200 కుటుంబాలు కూడా..

డోన్, ఏప్రిల్ 12: డోన్ మున్సిపాలిటీలో మంత్రి బుగ్గనకు మరో షాక్ తగిలింది. శుక్రవారం టీడీపీ డోన్ కూటమి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు సేనా, 4వ వార్డు కౌన్సిలర్ సుబ్బలక్ష్మి, ముస్లిం మైనార్టీ నాయకులు రఫిలు టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు వేసి కోట్ల పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా వైసీపీకి చెందిన మరో 200 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఆర్యవైశ్య సంఘం నేతగా వైసీపీలో కీలకంగా ఉన్న సేనా కుటుంబ సభ్యులు టీడీపీలోకి రావడంతో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. అదేవిధంగా వైసీపీకి చెందిన కౌన్సిలర్ సుబ్బలక్ష్మితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుశేన్ సోదరులు టీడీపీలోకి రావడంతో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి బుగ్గన పోకడలపై విసుగు చెందే సొంత పార్టీ నేతలు టీడీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, వలసల రామకృష్ణ, మాజీ సర్పంచ్ కేశవయ్య గౌడు, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడు, జిల్లా అధికార ప్రతినిధి విజయభట్టు, ఓబులాపురం శేషిరెడ్డి, కోట్రికే హరికిషణ్, మర్రి సరళాదేవి, భాస్కర్ నాయుడు, లక్ష్మినారాయణ యాదవ్, ఎర్రగుంట్లపల్లి రమేష్ రెడ్డి, గురుస్వామి యాదవ్, జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన పోదొడ్డి వైసీపీ 60 కుటుంబాలు: మండలంలోని పొదొడ్డి గ్రామానికి చెందిన దాదాపు 60 వైసీపీ కుటుంబాలు డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. పోదొడ్డి గ్రామానికి చెందిన ఎల్.రామిరెడ్డి, ఎల్.సూర్య నారాయణ రెడ్డి, ఎల్.వాసు నారాయణ రెడ్డి, చిన్న సుంకప్ప, మహేష్, మాజీ ఎంపీటీసీ కుమారుడు రంగనాయకులకు టీడీపీ కండువా వేసి కోట్ల పార్టీలోకి ఆహ్వానించారు.


టీడీపీలో చేరిన వారితో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

అందరికీ సూపర్ సిక్స్ పథకాలు: కోట్ల

బేతంచెర్ల: టీడీపీ అధికారంలోకి రాగానే పార్టీలకతీతంగా సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అందజేస్తామని టీడీపీ డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్.కొత్తపల్లి, ఆర్. బుక్కాపురం గ్రామాల్లో టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టన టీడీపీ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు మునీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ నాగరాజు, లక్ష్మన్న, బలరాముడు, మద్దయ్య, రవికుమార్, చెన్న య్య, శ్రీనివాసులు, చంద్రశేఖర్, మధు, రామచంద్రుడు, గోపాలశెట్టి, పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామిని దర్శించుకున్న కోట్ల: మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహ స్వామి మహాలక్ష్మి అమ్మవార్లను డోన్ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. కోట్ల వెంట టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, సీనియర్ టీడీపీ నాయకులు పోలూరు విజయ రాఘవరెడ్డి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, ఎరుకుల చెరువు శివ, వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, టైలర్ రాముడు, మధుశేఖర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్

డోన్, ఏప్రిల్ 12 : టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి రాగానే దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పింఛన్ ఇస్తారని ఆ పార్టీ కూటమి డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కూతురు కోట్ల నివేదిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3వ వార్డులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట్ల నివేదిత మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో దివ్యాంగులకు చేయూత కరువై రోడ్డున పడాల్సి వచ్చిందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్రికే ఫణిరాజ్, చిట్యాల మద్దయ్యగౌడు, బైసాని రాజు, ఎల్లగౌడు, చాటకొండ రజిని, ఎన్‌ఈ సరోజ, గేట్ రాజు, బీజేపీ నాయకులు ఆర్మీ రామయ్య, జనసేన నాయకులు పాల్గొన్నారు.

బీసీలను అణిచివేసిన వైసీపీ

కొలిమిగుండ్లరూరల్, ఏప్రిల్ 12: రాష్ట్రంలో బీసీ వర్గాలను అణిచి వేసిన పార్టీ వైసీపీ అని మండల టీడీపీ అధ్యక్షులు మూల రామేశ్వర రెడ్డి విమర్శించారు. శుక్రవారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలం గొర్విమాను పల్లె గ్రామంలో జయహో బీసీ కార్యక్రమాన్ని మూలె రామేశ్వర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

చాగలమర్రి, ఏప్రిల్ 12: ఆంగ్లబాషలో విద్యార్థుల నైపుణ్యం పెంచేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన టోఫెల్ ప్రిపరేటరీ సర్టిఫికేషన్ పరీక్షలను శుక్రవారం 15 పాఠశాలల్లో నిర్వహించారు. శుక్రవారం చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టోఫెల్ పరీక్షలను ఎంఈవో అనూరాధ తనిఖీ చేశారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు టోఫెల్ పరీక్ష నిర్వహించామని తెలిపారు. 3219 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని ఎంఈవో చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం కోటయ్య, సీఆర్పీ అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 12: కోవెలకుంట్ల పట్టణంలో జమ్మలమడుగు క్రాస్ రోడ్డు వద్ద బుజ్జి అనే వ్యక్తిపై పుల్లయ్య, రాముడు, చిన్నరాముడు, పరమాత్ముడు దాడి చేసి రక్తగాయాలకు గురిచేసినట్లు ఎస్ఐ వరప్రసాద్ శుక్రవారం తెలిపారు. పుల్లయ్య చెల్లెలిని పుట్టింటికి పంపలేదనే విషయంలో వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. బుజ్జి కుమారుడు లడ్డు ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నంద్యాల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ పట్టణంలో టీబీ రోడ్డులోని యూనియన్ బ్యాంకు సమీపంలో మోటార్ సైకిల్‌పై అహోబిలం గ్రామానికి వెళ్తున్న వెంకటరమణ ప్రమాదవశాత్తు కింద పడ్డారు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాలకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా పవిత్రోత్సవం

చాగలమర్రి, ఏప్రిల్ 12: చాగలమర్రి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో పవిత్రోత్సవం వైభవంగా నిర్వహించారు. వాసవీ మాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారిని వెండి రథంలో కొలువుదీర్చి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణబాబు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

'టీడీపీతోనే బీసీల సంక్షేమం'

చాగలమర్రి, ఏప్రిల్ 12: రాష్ట్రంలో టీడీపీతోనే బీసీల సంక్షేమం సాధ్యమని మండల బీసీ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం చాగలమర్రి బీసీ సంఘ కార్యాలయంలో జరిగిన సమా టవేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో బీసీలకు ఆదరణ పనిముట్లు, బ్యాంకుల్లో రుణాలు, ఇప్పించి ఆదుకుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పోరేషన్‌లను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. బీసీ సంఘం నాయకులు రామతీర్థం, పీరయ్య, సుబ్బరాయుడు, లాలయ్య, చిన్నికృష్ణయ్య పాల్గొన్నారు.

'ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి'

నంద్యాల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి అఖిలప్రియ చెప్పారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఆమె స్వగృహంలో శుక్రవారం ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్లు ఎవరికి వేశామన్నది ముఖ్యం కాదని, సమస్యలను పరిష్కరించారా? లేదా? అని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పట్టణంలో మంచి నీటి సమస్య ఉందా? లేదా? అని ఆమె డ్రైవర్లను ప్రశ్నించగా.. సమస్య ఉందని, అయితే పట్టించుకునే వారే లేరని ఆటో డ్రైవర్లు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్వీ ప్రసాదరెడ్డి, జయచంద్రారెడ్డి, సోముల రామకృ ష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రవరం, ఏప్రిల్ 12: మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాఘవేంద్రరెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రుద్రవరం, చిన్నకం బలూరు, యల్లావత్తుల, ఆలమూరు, హరినగరం, చిత్రేణిపల్లె సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు. సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు

చాగలమర్రి, ఏప్రిల్ 12: మండలంలోని పట్టాభిరామ, కోదండరామ, సీతారామ ఆలయాల్లో శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో సీతారాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహిళలు సామూహికంగా ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

నేటి నుంచి గంగమ్మ జాతర

రుద్రవరం, ఏప్రిల్ 12: రుద్రవరం మండలం పెద్ద కంబలూరు గ్రామంలో శనివారం నుంచి ఆవుల పబ్బం (గంగమ్మజాతర) నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. శుక్రవారం గ్రామ దేవతలకు పూజలు చేశారు. అమ్మవారికి జల్దీస్నానం చేయించారు. శని, ఆదివారాల్లో జాతర జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

బెలుంలో పర్యాటకుల సందడి

కొలిమిగుండ్లరూరల్, ఏప్రిల్ 12: మండలంలోని బెలుం గుహల్లో శుక్రవారం పర్యాటకుల సందడి నెలకొంది. రంజాన్ పర్వదినం, పాఠశాలలకు సెలవు రోజులు కావడంతో తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు బెలుం గుహలను సందర్శించడానికి తరలివచ్చారు. రంజాన్ సందర్భంగా ముస్లింల కుటుంబాలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఒక్కరోజే రూ 59,000 పర్యాట కుల ద్వారా ఆదాయం సమకూరినట్లు గుహల యూనిట్ మేనేజర్ అమర్‌నాథ్ రెడ్డి వెల్లడించారు.

తాగునీటి సమస్య పరిష్కారంలో విఫలం

టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి


మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

కోవెలకుంట్ల /సంజామల, ఏప్రిల్ 12: గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల, సంజామల మండలాల్లో ఆమె పర్యటించారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోవెలకుంట్ల, సంజామల టీడీపీ కార్యాలయాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కచాన్సుపేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ తాగునీటి సమస్య పరిష్కరించలేకపోయారని విమర్శించారు. ముందస్తు చర్యగా వర్షాలు కురవకపోవడంతో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడుతుందనే అంచనా లేకపోవడంతో తాగునీటి సమస్య అధికమైందన్నారు. కొన్ని గ్రామాల్లో పైప్‌లైన్లు వేయించినా కూడా నీరు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో స్థానిక వైసీపీ నాయకులు కొండలను, బంజరుభూములను ఆక్రమించుకొని అక్రమమైనింగ్ చేస్తూ కోట్లు దండుకుంటున్నారని విమర్శించారు. రైతులు సాగునీరు అందించాలని అధికారులను అడిగితే ప్రభుత్వం వారికి నోటీసులు ఇచ్చిందని అన్నారు. కోవెలకుంట్ల ప్రాంతంలో కుందూనదిపై రిజర్వాయర్ నిర్మిస్తామని ప్రజలను వంచించిన వ్యక్తి సీఎం జగన్ అని విమర్శించారు. ఏపీలో అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి పోలింగ్ శాతాన్ని పెంచి టీడీపీ అభ్యర్థులైన తనను, ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న బీసీ జనార్దన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈసమావేశంలో టీడీపీ నాయకులు బీవీ ప్రసాదరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, పొట్టిపాడు సుబ్బారెడ్డి, అమడాల మద్దిలేటి, డాక్టర్ పేరా శ్రీధర్‌రెడ్డి, గడ్డం అమరనాథరెడ్డి, సౌదరదిన్నె సుబ్బారెడ్డి గాండ్లపుల్లయ్య, గజ్జలహుసేనయ్య, వెలగటూరు ధనుంజయుడు, కలుగొట్ల అర్జున్‌రెడ్డి, పెనుగొండ రాజశేఖర్, అభిరుచి హోటల్ మధుతో పాటు బీజేపీ నాయకులు లింగన్న, చాందిని, జనసేన నాయకులు భాస్కర్, కాశీం, సంజామల మండలం టీడీపీ నాయకులు కమలపురి సర్పంచ్ విజయమ్మ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే పేదల జీవితాల్లో వెలుగు

ప్యాపిలి, ఏప్రిల్ 12: టీడీపీ మేనిఫెస్టోతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని మామిళ్లపల్లి, రాంపురం గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ నాగేశ్వరరావుయాదవ్, నాయకులు శ్రీనివాసులు, రామసుబ్బయ్య, ఆర్ఈ నాగరాజు, మోహన్‌యాదవ్, శ్రీనివాసులు, తమ్మినేని రాజశేఖర్‌నాయుడు, రామ్మోహన్‌యాదవ్, మల్లికార్జున, రాంపురం నాగేశ్వరా వుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

డోన్: డోన్ నియోజకవర్గంలో గత మూడేళ్ల పాటు టీడీపీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంఎస్ఆర్ కార్యాలయం నందు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కోట్ల సుజాతమ్మతో పాటు ఆమె కూతురు కోట్ల నివేదిత సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రజా వైద్యశాల మల్లికార్జున, అబి రెడ్డిపల్లి గోవిందు, ఆలా మల్లికార్జున రెడ్డి, అజీజ్, ఎల్ఐసీ శ్రీరాములు, చక్రపాణి గౌడు, తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి'

దొర్నిపాడు, ఏప్రిల్ 12: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండుపాపల గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. గోపవరం కాశీ విశ్వనాథ్‌రెడ్డి, అంబటి మహేశ్వర్‌రెడ్డి, ఏరువ ప్రసాదురెడ్డి, సిద్ధి సత్యం, మల్లేశ్వరచౌదరి, ఎండూరి గోపాల్‌నాయుడు, వెంకట్‌నాయుడు ఉన్నారు.

టీడీపీలో చేరిక: దొర్నిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బత్తుల నడిపి వెంకటసుబ్బన్న, బత్తుల కృష్ణయ్య, బత్తుల సురేష్, సారమేకల ఉసేని బ్రదర్స్, మూరవోని లింగన్న, మరో 20 కుటుంబాలు మాజీ మండల అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి భార్గవ్ రామ్ కండువా కప్పి టీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భూమా సంతోష్‌రెడ్డి, భూమా సందీప్‌రెడ్డి, ఏరువ ప్రసాద్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సిద్ధి సత్యం ఉన్నారు.


నీడ కరువు

బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు, విద్యార్థుల ఇక్కట్లు


మండుటెండలో రోడ్డు పక్కన నిలిచిన విద్యార్థులు

చాగలమర్రి, ఏప్రిల్ 12: హైవే రహదారిపై బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండుటెండలో బస్సుల కోసం రహదారులపైనే నిరీక్షణ చేస్తున్నారు. మల్లేవేముల బస్టాండు, అడ్డవాగు, నగల్లపాడు, మద్దూరు, పెద్దబోదనం, రాంపల్లెమెట్ట, చింతకొమ్మదిన్నె మెట్టల వద్ద ఎలాంటి బస్సు షెల్టర్‌లు లేవు. దీంతో ప్రయాణికులు ఎండలో, చెట్ల కింద, దుకాణాల్లో బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి. చాగలమర్రిలో రూ.20 లక్షలతో నిర్మించిన బస్టాండు కూడా నిరుపయోగంగా మారింది. అలాగే ఆళ్లగడ్డ, రుద్రవరం, శిరివెళ్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, మండలాల్లో బస్సులు తిరిగే ప్రధాన రహదారుల్లో సెల్టర్లను నిర్మించలేదు. వేసవి ప్రారంభం కావడంతో ఎండల కష్టాలు తప్పడం లేదు. అధికారులు స్పందించి హైవే రహదారుల్లో బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, విద్యార్థులు కోరుతున్నారు.

ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీ


శిరివెళ్లలో ప్రచారం నిర్వహిస్తున్న భూమా అఖిలప్రియ

శిరివెళ్ల, ఏప్రిల్ 12: రాష్ట్రంలోని ముస్లింల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని టీడీపీ ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. మండలంలోని గోవిందపల్లె, శిరివెళ్లలోని 107వ బూత్‌లో ఆమె శుక్రవారం పర్యటించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజలకు అందించబోయే పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మురళి, యామా గుర్రప్ప, సూరా రామ, శ్రీనివాసరెడ్డి, రవిచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, బీసీ ఫిదా హుసే న్, కొట్టం మునాఫ్, షేక్షా, అబుబాకర్ సిద్ధిక్, జిక్రియా, రహూఫ్, షఫివుల్లా పాల్గొ న్నారు.

'వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం'

నంద్యాల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి):/రుద్రవరం: రాష్ట్రంలో వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రుద్రవరంలోని దళిత కాలనీకి చెందిన మౌలాలి, ఎర్రన్న, ఓబులేసు, చిన్నయ్య, జకరయ్య, నరసింహులుతో పాటు మరో 69 కుటుంబాలు వార్డు మెంబర్ సుంకయ్య ఆధ్వర్యంలో అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరాయి.

- అఖిలప్రియ సమక్షంలో బి.నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రాజు, రవి, నరసింహ, చిన్న ఓబన్న, శ్రీనుతో పాటు మరో 42 కుటుంబాల వారు టీడీపీలో చేరాయి. గంగుల పృథ్వీరాజ్‌కుమార్‌రెడ్డి, ప్రహ్లాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.